పత్రికా ప్రకటన తేది.13.10.2018.

రవీంద్రభారతి లో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ , బ్రహ్మకుమారీలు సంయుక్తంగా ' గ్లోబల్ కల్చరల్ ఫెస్టివల్ ' పేరుతో నిర్వహించిన బతుకమ్మ సంబురాలను పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం బ్రహ్మకుమారీల తో కలిసి ప్రారంబించారు. బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి.

సాంస్కృతిక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ బతుకమ్మ సంబురాలను విశ్వవ్యాప్తం చేసే కార్యక్రమములో భాగంగా బ్రహ్మకుమారీలతో అవగాహన ఓప్పందం చేసుకోవడం వల్ల వివిధ దేశాలలో బతుకమ్మ సంబురాలను నిర్వహించే అవకాశం ఉందన్నారు.

తెలంగాణ బతుకు చిత్రం మార్చే పండుగ బతుకమ్మ అన్నారు. మహిళల చేత మహిళలు నిర్వహించే బతుకమ్మ పండుగ తెలంగాణ లో తప్ప ప్రపంచంలో మరేక్కడ లేదన్నారు. తెలంగాణ కు పరిమితమైన బతుకమ్మను విశ్వవ్యాప్తం చేయడానికి ప్రభుత్వం తరుపున అనేక కార్యక్రమాలను రూపోందిస్తూన్నట్లు వెల్లడించారు. బతుకమ్మ వేడుకల లో భాగంగా 25 దేశాల నుంచి 75 మంది విదేశీ మహిళలు బతుకమ్మ అడి పాడారు. వివిధ దేశాల నుండి వచ్చిన బ్రహ్మకుమారీలు బతుకమ్మ సంబరాలలో భాగంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాల ప్రధర్శన అందరిని అకుట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, జస్టీస్ అమరనాథ్ గౌడ్ , సంతోష్ దిది లతో పాటు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన బ్రహ్మకుమారీలు పాల్గోన్నారు.